

# నీటి భాగోతం

భమిడి వెంకటేశ్వర్లు

సీతారామయ్యకు ఏమీ తోచటం లేదు. ఇప్పటికి ఎన్నోసార్లు ఆకాశంకేసి చూశాడు. ఎక్కడైనా నల్లమబ్బులు కనబడి వర్షం కురిసే సూచనలున్నాయేమోనని. పత్రికల్లోని వాతావరణం, వాన యోగం గురించిన వార్తలు ప్రత్యేకించి చదువుతాడు. ఇక టీవిలో వార్తలు సరేసరి. ఎండలు ఫెళఫెళమంటున్నాయికాని వాన చినుకులకు యోగం లేదనిపిస్తోంది. ఆయనలో విసుగు, కోపం, చికాకు తెలుగు సినిమాల్లోని బూతు హాస్యంలా - ఆవరించింది. దానికి తోడు చక్రవర్తి మాటలు గుర్తుకొస్తున్నాయి. "కుళాయిలో నీళ్ళు సరిగా రాకపోయినా, ఎక్కువగా వచ్చేందుకు చాలామంది ఎన్నో అడ్డదార్లు తొక్కుతున్నారు. మీరు కూడా ప్రయత్నించవచ్చుగా" అంటూ.

"నాకటువంటి పనులు నచ్చవు" ఎన్నోసార్లు చెప్పాడాయన.

"పోనీ కుళాయికే మోటరు తగిలించండి... బోలెడు నీళ్ళు బాగా వస్తాయి కదా..." చక్రవర్తి సలహా ఇచ్చాడు.

సీతారామయ్యకు ఆ వ్యవహారం తెలీకపోలేదు.

"నీటి వాడకం తక్కువ.. బిల్లు కట్టడం

ఎక్కువయిపోతోంది" చిరాగ్గా అన్నాడు చక్రవర్తి.

మనుషులు తక్కువే అయినా, నీటి వాడకం మాత్రం జోరుగానే ఉంటోంది. పనిమనుషులు నీళ్ళు జాగ్రత్తగా వాడతారా... బకెట్టులోకి నీళ్ళు పట్టుకుని గిన్నెలు కడగాలి. బట్టలు జాడించుకోవాలి. ఎంత నీరు వృధా చేస్తున్నామో ఆలోచించండి. మీ పనిమనిషికి నేను చెబితే వింటుందా.... మీరు దానికి చెప్పలేరు... పని మానేస్తుందని" సీతారామయ్యకు కోపం వచ్చింది.

"నీటి మీటరుకు కనెక్షను కొన్ని రోజులు తప్పించండి. బిల్లు ఎక్కువగా రాదు" చక్రవర్తి మరో అడుగు ముందుకు వేశాడు ప్రతిపక్షంలోని సభ్యుల్లాగా.

"నీళ్ళ గురించి ఇంత వ్యాఖ్యానం ఏమిటండి" నవ్వుతూ అన్నాడు ఆయన కాస్త జాగ్రత్తగా నీళ్ళు వాడండి అని చెబుతూ.

ఆ ఇంటిలో చక్రవర్తికి ఎటువంటి నీళ్ళ సమస్య లేదు. మూడు డ్రమ్ములు పట్టేందుకు నీళ్ళకుండీ ఉంది. మూడున్నర మనుషులకు ఇంత వాడకమా? కుళాయిలు కట్టరు. పైగా అనవసరపు వ్యాఖ్యానం ఒకటి! జాగ్రత్తగా నీళ్ళు వాడమంటే మహాభారత్ లెవెల్లో రామాయణం వల్లిస్తాడు చక్రవర్తి. పైగా ఇలా అంటాడు "ఇన్ని ఇళ్ళు మారినాకాని, మీలా నీళ్ళకోసం మండిపడేవారిని చూడలేదు. అప్పులు తీర్చేందుకు సొంత ఇల్లు అద్దెకిచ్చి, అద్దె ఇంట్లో ఉంటున్నాను. కొన్ని అప్పులు తీరితే మీ ఇంట్లో ఉండనులెండి."

సీతారామయ్యకి బిపి పెరిగింది. "చదువుకున్నవారు, ఉద్యోగం చేస్తూ - మీరు ఇలా మాట్లాడటం బాగాలేదు. నాకన్నా వయసులో మీరు చిన్నవారు. నీళ్ళు వృధా చేయవద్దన్నాను కాని, వాడద్దనలేదు కదా. నీటి బిల్లు చెల్లిస్తున్నవారంతా ఇలా విరుచుకుపడితే, మేమూ నోళ్ళు విప్పాల్సి ఉంటుంది. ఇలా అయితే మీరిక ఈ ఇంట్లో ఉండలేరు. త్వరగా ఖాళీ చేసేస్తే ఉభయులకు మంచిది" నిశ్చయంగా, ఆవేశంగా అన్నాడు సీతారామయ్య.

"నేను అసలు ఇల్లు కాళీ చేయను... కనీస సౌకర్యాలు వసతులు లేకుండా అద్దె తీసుకోవడం పద్ధతి కాదు. కుళాయి నీళ్ళు రాకపోతే, చాలకపోతే... బోరింగు వేయించండి.. అందరిళ్ళల్లోనూ బోరింగులున్నాయి కదా..." చక్రవర్తి నిర్లక్ష్యంగా అన్నాడు - ఎందుకూరుకోవాలి అన్నట్లుగా.

"డబ్బు చెల్లిస్తున్నంత మాత్రాన వృధా చేయమని ఎవరూ చెప్పరు. వీలయినంత వాడకం తగ్గించమని, చెబుతున్నాను - అంతే!"

చక్రవర్తి సీతారామయ్యకు ఓ ఉచిత సలహాను చాలాసార్లు ఇచ్చాడు. "లైను మెన్‌తో చెప్పి వాటరు

## సపోర్టర్స్!

స్త్రీకి పురుషుడు
తోడూ, నీడ!
పురుషుడికి స్త్రీ
వెన్నెలవాడ!!

## తప్పదు!

బాధల్లో మనసును రాయి
చేసుకుంటే జీవితం హాయి
అట్లాకాకుంటే మాత్రం భాయీ
బ్రతుకంతా చీటకి రేయి!

## వాస్తవం!

బతుకు బండి సాగితే
నల్లేరు మీద నడక!
కారణమేదైనా 'ఆగితే'
డొంకలోని పయనమిక!

## యస్!

చీకటి గుయ్యారంలో
ఎంత వెదికినా శూన్యం
వెలుతురు పొలంలో
కాసింత శ్రమించినా గుప్పెడధాన్యం

**- పాయసం సుబ్రహ్మణ్య మహర్షి**

మీటరు రీడింగు తగ్గించుకోవచ్చుగా... అలాగే కరెంటు విషయంలోనూ గవర్నమెంటుకు కట్టేబదులు, లైనుమన్‌తో ఏర్పాటు మంచిది కదా... ఇది చాలా మంది చేసేదే!"

"నాకు మోసం చేయడం ఇష్టం ఉండదు. కాబట్టి ఆ పనులు చేయను. ఇటువంటి ఆలోచనలు మంచివి కావు. మీరు నాలో టెన్షన్ పెంచుతున్నారు" సీతారామయ్యకిలా చెప్పడం అలవాటయిపోయింది.

"ఇల్లు కాళీ చేసేయాలిట... వీడొక్కడే ఇల్లు కట్టినట్లు ఫోజు... పైగా తప్పుడు పనులు చేయడంట..." చక్రవర్తి గొణుక్కోవడం కూడా మామూలే!

సీతారామయ్య ఆలోచిస్తున్నాడు. తెలివి తక్కువ వాళ్ళు ఇళ్ళు నిర్మిస్తే - తెలివైనవాళ్ళు వాటిల్లో అద్దెకుంటారని ఏ మహానుభావుడన్నాడోగాని అది అక్షరసత్యం. ఇంటి నిర్మాణంలో ఎన్నో సాధకబాధకాలు, శ్రమ, కష్టం, సమస్యలున్నాయి. "సొంత ఇల్లు" అనే తృప్తి తప్ప మరేమీ కనిపించలేదు సీతారామయ్యకు. ఏదో తోడు సాయం కోసం ఇల్లు అద్దెకిస్తారు కొందరు. కొంత అద్దె వస్తుందని చాలామంది ఇస్తారు. వ్యాపార ధోరణిలో అద్దెకిచ్చేవాళ్ళు ఉన్నారు. ఎవరి కారణాలు వారికుంటాయి. కాని రాను రాను సీతారామయ్య అద్దెకుండే వారి ద్వారా తరచు చికాకును, మనస్తాపాన్ని పొందుతున్నాడనే చెప్పాలి.

నిజానికి సీతారామయ్య నీళ్ళ విషయంలో చాలా శ్రద్ధ వహిస్తాడు. ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలిగించడు. అయితే కాస్త చాదస్తం ఇలా ఎదురుతిరుగుతోంది. నిజానికి వాళ్ళింటిలో బావి ఉంది. పాతికేళ్ళనాడు పది అడుగులు తవ్విస్తే అయిదారడుగుల లోతు నీళ్ళు ఉండేవి. క్రమంగా లోతు తీస్తూవుంటే ప్రస్తుతానికి నలభయ్ అడుగులకు చేరుకుంది. ఏటా తుఫానులు, భారీ వర్షాలు వస్తేగాని నీళ్ళు చేరని పరిస్థితి ఏడెనిమిది ఏళ్ళ నుంచి. అయినా బావిలో నీళ్ళు తోడేవాళ్ళెవరు... చాలామంది సుఖానికి అలవాటు పడ్డవారే!

"అప్పుడప్పుడు బావిలో నీళ్ళు తోడండి. కాస్త వ్యాయామంగా ఉంటుంది" అని ఎన్నోసార్లు చెప్పాడాయన.

కాని వినేదెవరు?

"కనీసం ఇల్లు కడిగేందుకో... టాయిలెట్లలోకి నీళ్ళు బావిలోంచి తోడండి."

కానీ అంత ఓపిక, అవసరం ఎవరికుంది! ఇది యాంత్రిక యుగం... పైగా స్పీడుకాలం.

నేలతల్లి గొంతు ఎండిపోయి చాలా ఏళ్ళు అవుతోంది. అపార్టుమెంట్ల నిర్మాణం, ఇళ్ళనిర్మాణం, బోరింగుల రంగ ప్రవేశం... వాటికి కరెంటు మోటార్లు తగిలించడం... ఫలితంగా భూమిలో చుక్కనీటికోసం ఎంతో శ్రమ .... ఖర్చు...

ఆ నుయ్యి మూసేయచ్చుగా... నీళ్ళు లేని బావి ఎందుకు.. అని చక్రవర్తి తరచు అంటుంటాడు.

"ఇప్పటికి ఆ బావి ఖర్చు మూడు వేలు అయింది. అది మూయాలంటే అయిదు వేలు ఖర్చు చేయాలి - మట్టి, కూలీతో కలిపి... అయినా బావి ఉండాల్సిందే అలాగ... సీతారామయ్య మరింత నిశ్చయంగా అంటాడు.

దాదాపుగా ఏడెనిమిదేళ్ళ నుంచి నగరంలో నీళ్ళ పరిస్థితి దారుణంగా మారిపోయిందని పాలకులకు రాజకీయ నాయకులకు తెలిసిన విషయమే! ఎవరికి తోచిన లెవెల్లో స్టేట్‌మెంట్లు ఇవ్వడం, వారు మాట్లాడే మైకులకు అలవాటయిపోయింది. ప్రజలకూ అర్ధమయిపోయింది - ఈ నీళ్ళ భాగోతం ఇంతే అని!

సీతారామయ్య కుళాయి ముందు నిలబడ్డాడు. నీళ్ళు రావాలా మానాలా అన్నట్లు ఎదురుచూస్తున్నాయి. కొందరు గొప్పవాళ్ళు పెద్దవాళ్ళు కుళాయిలకు బిగించిన మోటార్లు కారణంగా తెలిసిందే. కాబట్టి నిజాయితీ పరులు ఎదురుచూపులు తప్పవు.

పై అధికారులకు ఈ విషయం మీద ఫిర్యాదు

చేశాడు సీతారామయ్య.

"మీరు వ్రాత పూర్వకంగా రిపోర్టు రాసివ్వండి" అని కొటేషను డైలాగు విసిరేవారు శ్రీమాన్ అధికారులు. నోటితో చెప్పే విషయాలు కాగితాల మీదకు వెడితే శతృత్వం మాట దేవుడెరుగు. శాస్త్రీలకే ముప్పు వచ్చిన కంప్యూటర్ కాలం, దుర్మార్గం, అన్యాయం, అవినీతి, అరాచకం, దౌర్జన్యం బట్టలిప్పుకుని బ్రేక్ డాన్సు రూపంలో పరుగెడుతోందని జగమెరిగిన సత్యం.

సీతారామయ్యకు మరిచిపోలేని చేదు అనుభవం ఒకటుంది. చాలా ఏళ్ళ క్రితం - లతానగర్ కెళ్ళినప్పుడు రోడ్డుమీద ఓ కుళాయి కనబడింది. దాని కింద నీళ్ళ బిందె ఉంది. ఎప్పట్నుంచి నీళ్ళు పోతున్నాయోగాని, ఆయన వెంటనే చూసి కట్టేశాడు.

అంతలో ఓ యువకుడొచ్చి "ఎందుకు కట్టేసినట్లు" అంటూ నిలదీశాడు.

"బిందె నిండి, నీళ్ళుపోతున్నాయిగా".

"పోతేపోనీ. కుళాయి నీ బాబుగాడిదా?"

"మీ ఇంట్లో అయితే ఇలా కుళాయి నీళ్ళు వృధాగా పోనిస్తావా..... నీటి గురించి, దాని విలువ నీకేం తెలుసు... జేబులోనుంచి రూపాయి తీసి ఖర్చుపెడితే దాని పవరు తెలుస్తుంది.. అవునో కాదో వెళ్ళి నీ బాబు నడుగు..."

సీతారామయ్య ధోరణికి అడ్డుపడ్డాడు సదరు యువకుడు. ఉరఫ్ భావిభారత పౌరుడు "ఎళ్ళవయ్యా... సలహాలు, సూచనలకు ఇది ప్లాట్‌ఫారం కాదు.. నీ పని చూసుకో... అనవసరంగా కోతి వడ్రంగి కథ గుర్తుకు రానీయకు."

సీతారామయ్యకు టెన్షను పెరిగింది. అందుకే తగ్గించుకునే ప్రయత్నం చేసుకున్నాడు. "ఇటువంటివారు సమాజంలో గూండాయిజంతో బతుకుతున్నారు. వీరికి ప్రభుత్వం ఉద్యోగాలిచ్చి పనిచేయించుకోలేకపోతోంది".

కాలం పరుగెడుతోంది. నీళ్ళ పరిస్థితి మరింత విషమించింది. కుళాయి నీళ్ళు సరిగా రాకపోడం,, నీళ్ళు చాలకపోడం... బోరింగు కోసం చక్రవర్తి ఒత్తిడి చేయడం... అందుకు తన అశక్తత తెలుపడం సీతారామయ్యకు రివాజయిపోయింది. అంతకు మించి చక్రవర్తి ఇంటిపట్టునే ఉండకపోవడం... ఉన్నా ఏదో టెన్షనులో ఉన్నట్లుగా కనిపిస్తున్నాడు.

ఓ ఆదివారం చక్రవర్తిని నిలదీసి అడిగాడు "చూస్తున్నారుగా నీళ్ళ పరిస్థితి... మీవద్ద అద్దె తీసుకుంటూ మీకు చాలినన్ని నీళ్ళు ఇవ్వలేకపోతున్నాను. మీరు ఖాళీ చేస్తే బాగుంటుందేమో" బుజ్జగిస్తున్నట్లుగా.

చక్రవర్తి మరింత చికాకుపడ్డాడు. అయితే నోరు విప్పలేకపోయాడు.

"ఏవిటలా ఉన్నారు... ఎనీ ప్రాబ్లెం?"

చక్రవర్తికెలా చెప్పాలో అర్థం కాలేదు.

"చెప్పండి.. పర్వాలేదు... సమస్యలు ఉంటూనే ఉంటాయి. పరిష్కారం మనమే చూసుకోవాలి..."

చక్రవర్తికి చెప్పక తప్పలేదు. "ఇల్లు అద్దెకిస్తే, అద్దెకున్న వాడు నా కొంప ముంచాడు" అంటూ.

"ఏమైంది?"

"ఇంట్లోకి నీళ్ళు సరిగా రావటం లేదని, కుళాయికి మోటరు పెట్టాడు ఆ పెద్ద మనిషి. దానికి తోడు వాటరు మీటరుకి కనెక్షను తప్పించాడు. నీటి సరఫరా అధికారులకు అందిన కంప్లయింటులో ఈ విషయం బయటపడింది. ఫలితంగా నీటి సరఫరా నిలిపేశాడు. నాకు నోటీసు అందింది. వాళ్ళ నిర్వాకానికి నాకు ఇది శిక్ష" చక్రవర్తి కళ్ళల్లో నీటి తెర కనిపిస్తోంది.

చూశారా! మీరు నాకు సలహాయిచ్చారు. ఇప్పుడు మీకు ఆపర్యవసానం అనుభవంలోకి వచ్చింది. తప్పుడు పనులకు శిక్ష తప్పదు. రోజులు ఎప్పుడూ మనవి కావు. ఎదుటివాడి కన్ను పొడిచి వాడేడుస్తుంటే ఆనందించాలనుకోడంలోని విషాదం ఇలాగే ఉంటుంది. బురదలో కాళ్ళు పెట్టే ముందు, కాళ్ళు కడగటానికైనా నీళ్ళున్నాయో లేవో చూసుకోవాలి. జీవితంలో అన్ని విషయాల్లోనూ పొదుపు - అదుపు ఉండాలి. దాని ఫలితం మనకే ఉంటుంది. ఆ లాభమూ మనమే పొందుతాం...'' చెబుతున్నాడు సీతారామయ్య.

''అయ్యా.... అసలే గొడవ లోపడితే, మీ ఉపన్యాసం ఏవిటి... ఇప్పుడు నన్నేం చేయమంటారు..'' చక్రవర్తి బుర్ర గోక్కున్నాడు.

"అయినా సొంత ఇంటిని అద్దెకిచ్చి - దురాశ పడ్డావు. యజమాని పక్కన లేకపోతే కిరాయిదారులు ఎన్నో తప్పుడు పనులు చేస్తారు.. ఇప్పటికైనా తెలిసిందా.

"నన్ను గట్టెక్కించండి".

"సరే... ఆ విషయం నాకొదిలిపెట్టు.. అయితే నువ్వు నీ ఇంటిలోనే ఉండాలన్నది నా ఉద్దేశం.. లేకపోతే రేపు మరో పెద్ద మనిషి ఇంకో ఘనకార్యం చేయచ్చు."

"బుద్ధి వచ్చిందిగా..." అన్నాడు చక్రవర్తి.

చక్రవర్తి ఇంటిలోని కుళాయి సమస్య నుంచి బయటపడ్డాడు. సీతారామయ్య అందుకు సాయపడ్డాడు.

పదిరోజుల తరువాత అడిగాడు చక్రవర్తి "మీ ఇంట్లో ఉండమంటారా.... మా ఇంటికి వెళ్ళమంటారా" అని.

"నీ ఇష్టం... నేనేం చెప్పను" అన్నాడు సీతారామయ్య.

చక్రవర్తి ఇల్లు ఖాళీ చేసి వెళ్ళిపోయాడు.

సీతారామయ్య కుళాయి వైపు చూస్తున్నాడు.

"కొందరికి సమస్యలు ఎలా ఉంటాయో తెలియచెప్పాలంటే అప్పుడప్పుడు ఇటువంటి సలహాలు ఇవ్వక తప్పదేమో" చక్రవర్తి ఇంటిలోని కిరాయిదారుకి మనసులోనే కృతజ్ఞతలు తెలుపుకున్నాడు సీతారామయ్య. ❋


| | | |
|---|---|---|
| 6 | 11 | 4 |
| 5 | 7 | 9 |
| 10 | 3 | 8 |

**కోటీశ్వరుడు**
అయ్యేది ఎవరు?
(ప్రవేశరుసుములేదు)



**ప్రత్యేక బహుమతులు :** మారుతి కారు 800 సి.సి., మోటార్ సైకిల్, చేతక్ స్కూటర్, కలర్ టీ.వీ., ఫ్రిజ్, ఎయిర్ కూలర్, వాషింగ్ మెషీన్,

**సంతృప్తి బహుమతులు :** కెమేరా, టూ - ఇన్ - ఒన్, ఫ్యాన్‌లు, బంగారు గొలుసు, చీరలు, రిస్ట్ వాచ్, ఎం.బి మరియు హెచ్.పి స్కీము కింద అందజేయబడతాయి. ఇచ్చిన నమూనా ప్రకారం తొమ్మిది గళ్ళతో కూడిన అమరికను తయారు చేసుకుని 5 నుండి 13 వరకూ అంకెలను ఉపయోగించి ఏవైపు నుంచి కూడినా 27 వచ్చేట్లు వేయండి. ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను పోస్ట్‌కార్డ్/ఇన్‌లాండ్ కవర్/కవరు ద్వారా పది రోజుల్లోగా మాకు అందేలా సాధారణ పోస్టు ద్వారా పంపగలరు. మొదటి 200 ఎంట్రీలకు 10 గ్రాముల గోల్డ్‌చైన్ బహూకరించబడును.

**Address : Soni Enterprises (V)**
**P.O. KASBA - 854 330**